# డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం

(Accredited with NAAC 'B' Grade, UGC-12(B) Status, 2(F) Certified and ISO 9001:2015)

# Dr.BRAU News Recap

(Bi-Lingual In - House Journal)

ESTD.2008



ETCHERLA - SRIKAKULAM, (A.P.) INDIA-532410 **APRIL, 2024** Tel.No.08942-240900, www.brau.edu.in




## మహానీయులకు ఘన నివాళిలు

దేశ ప్రగతికు, అణగారిన వర్గాల అభ్యున్నతికు ఎనలేని కృషి చేసిన ఇద్దరు మహానీయులకు డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వేర్వేరుగా ఘననివాళిలు అర్పించింది. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

రాజ్యాంగ నిర్మాత, రాజనీతజ్ఞుడు, ఆర్థికవేత్త, ప్రపంచ మేధావి, బహూజన బంధువుగా ఖ్యాతిగాంచిన డా. బి.ఆర్.అంబేద్కర్ 133వ జయింతి కార్యక్రమాన్ని ఏప్రిల్ 14న 'వర్శిటీలో నిర్వహించారు. కార్యక్రమానికి ముందు, వర్శిటీలోని అంబేద్కర్ విగ్రహాలకు వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజనితో పాటు వర్శిటీ అధికారులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పూలమాలలు వేసి ఘననివాళిలు అర్పించారు. తర్వాత వర్శిటీ ఇ.సి.హాల్లో జరిగిన సమావేశంలో, అంబేద్కర్ జయింతి సందర్భంగా... వర్శిటీ అధ్యాపకులు రాసిన వ్యాసాలతో కూడిన 'ద ట్రిబ్యూట్ టూ డా.బి.ఆర్.అంబేద్కర్' అనే ప్రత్యేక సంపుటిని వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య





కె.ఆర్.రజని మాట్లాడారు. అధ్యాపకులు అంబేద్కర్ జీవితంపై మరింత అధ్యయనం చేయాలన్నారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు కొనసాగించేందుకు వర్శిటీ అత్యధిక ప్రాధాన్యత ఇవ్వనుందన్నారు.

సామాజిక సంఘ సంస్కర్త, భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయింతిని కూడా వర్శిటీలో వేడుకుగా నిర్వహించారు. ఏప్రిల్ 5న జరిగిన ఈ జయింతి కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.ఆర్.రజని ప్రసంగించారు. బహూజన వర్గాలకు ఆయన చేసిన కృషి శ్లాఘనీయమన్నారు. సుమారు మూడు దశాబ్ధాలుపాటు కేంద్ర మంత్రిగా ఉంటూ సామాజిక న్యాయం కోసం కృషి చేశారన్నారు.

ఈ కార్యక్రమాల్లో యూనివర్శిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, వర్శిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.ఎస్.ఉదయ్‌భాస్కర్, డా.సిహెచ్.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎచ్చెర్లలోని ఐఐఐటిలో జరిగిన డా.అంబేద్కర్ జయింతి కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.ఆర్.రజని పాల్గొని ప్రసంగించారు.

## AIU Meet



Telangana Governor C.P. Radhakrishnan inaugurated the 98th Annual Meet and National Conference of Vice-chancellors', held at Hyderabad from 15th to 17th April, 2024. The meeting was organised by the Association of Indian Universities (AIU) in association with ICFAI Foundation for Higher Education (Deemed to be University) Hyderabad. Delivering his address Radhakrishnan advised the students to equip themselves to compete with best talents at global level. He congratulated AIU and ICFAI Foundation for Higher Education for conducting this national conference and said that the AIU is creating knowledge power in the higher education and keen interest to strengthening the standards of education system in the country. The introduction of Bharat Knowledge system (BKS) is one such steps towards educational development, he added. He appealed to all Universities to create and develop enthusiasm and talent to fulfil the dream of Vikasit Bharat envisioned by Prime Minister Narendra Modi. Association of Indian Universities (AIU) president Prof G.D. Sharma, All India

(Continue on 4th page)




## Reforming the curriculum and Redesigning Pedagogy

ఉపాధి, ఉజ్వల భవిష్యత్ అందించే విధంగా ప్రస్తుత పాఠ్యాంశాల్లో మార్పులు చేపట్టడంపై డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఏప్రిల్ 8 మరియు 10 తేదీల్లో ప్రత్యేక సమావేశాలను నిర్వహించింది. ఏకకాలంలో ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పద్ధతిలో వివిధ వర్శిటీల నుంచి అధ్యాపకులు, విద్యా నిపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఫిలాసపీ అండ్ రెలిజియస్ - తరువాయి 2లో

## APSCHE review on edx courses

The Andhra Pradesh State Council for Higher Education (APSCHE) has conducted a review meeting on edx courses on 12th, April 2024 through virtual mode. Prof K. Hema Chandra Reddy, Chairman, APSCHE advised the students to come forward to utilise the opportunity of edx courses.



(Continue on 2nd page)

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు

ఓటు హక్కు వినియోగం, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం తదితర అంశాలపై డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర సమాచార ప్రసార శాఖకు చెందిన సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్(సిబిసి), వర్సిటీ జర్నలిజం అండ్ మాస్‌కమ్యూనికేషన్ విభాగాలు సంయుక్తంగా ఏప్రిల్ 25న 'ఓటు విద్య-ఎన్నికల వ్యవస్థలో భాగస్వామ్యం' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్(సిబిసి) మరియు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) ఏపీ అదనపు డైరెక్టు జనరల్ రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ యువత నిరాశ వీడి భారత్ భవిష్యత్ కోసం ఓటు హక్కు వినియోగమనేది బాధ్యతగా భావించాలన్నారు. జిల్లా ఫీల్డ్ పబ్లిషిటీ అధికారి బగాది తారకప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముందు వర్సిటీలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి వీసీ ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా పొందూరు మండలం గోకర్ణపల్లి గ్రామానికి చెందిన చక్రపాణి బుర్రకథ బృందం ఓటు హక్కుపై చైతన్య పరిచే జానపద గేయాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. 'ఓటు విద్య-ఎన్నికల వ్యవస్థలో భాగస్వామ్యం' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు ఈ కార్యక్రమంలో సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు.

జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా అధికారుల బృందం వర్సిటీని ఏప్రిల్ 6న సందర్శించి విద్యార్థులు, సిబ్బందితో 'ఓటుహక్కు-అందరి బాధ్యత అంటూ' ప్రతిజ్ఞ చేయించారు.




ప్రజాస్వామ్య పరిరక్షణకు విద్యావంతులు, మేధావులు, విద్యార్థులు ఓటు వినియోగం అనే యజ్ఞంలో పాల్గొనాలని ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు పేర్కొన్నారు. ఇతర జిల్లాల కంటే శ్రీకాకుళం పార్లమెంట్ మరియు జిల్లాలోని శాసనసభ స్థానాల్లో పోలింగ్ శాతం పెంచేందుకు అందరూ కృషి చేయాలన్నారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్.నారాయణరావు, డిఎస్‌డిఓ డా. కె.శ్రీధర్, సెట్‌శ్రీ మేనేజర్ వి.వి.అప్పలనాయుడు, పర్యాటక శాఖ అసిస్టెంట్ అధికారి బి.రమేష్, డా.బిఆర్‌ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా. సిహెచ్.రాజశేఖరరావు, డా.ఎస్.ఉదయ్‌భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డా.బిఆర్‌ఏయూ మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ సేవాకార్యకర్తలు 'ఓటు హక్కు, దాని అవశ్యకత'పై ఏప్రిల్ 19వ తేదీన శ్రీకాకుళం పట్టణంలో ఏడు రోడ్ల కూడలి నుంచి ఆర్ట్స్ కళాశాల మైదానం వరకూ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. 'ఓటు వేద్దాం' అంటూ వీరంతా ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా.ఎస్.ఉదయ్‌భాస్కర్, డా. సిహెచ్. రాజశేఖరరావు నేతృత్వంలో వర్సిటీ పీవోలు, అధ్యాపకులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ ర్యాలీను క్యాంపస్‌లో వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని ప్రారంభించారు.









## వార్షిక సమావేశం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలోని ఎం.కాం. విభాగపు విద్యార్థులు "కామర్స్ క్లబ్" వార్షిక సమావేశాన్ని ఏప్రిల్ 10వ తేదీన విభాగంలో నిర్వహించారు. ఏడాది పొడుగునా జరిపిన కార్యక్రమాలు, ప్రయోజనకరమైన సమావేశాల సంబంధిత నివేదికను ఈ సందర్భంగా సమర్పించారు. డీసీఎంఎస్ సమన్వయకర్త డా. ఎన్.సంతోష్ రంగనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## A New idea

డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల- మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు రూపొందించిన ఎలక్ట్రికల్ కారును ఏప్రిల్ 30వ తేదీన వీసీ ఆచార్య కె. ఆర్.రజని ఆవిష్కరించారు. మారుతి 800 కారుకు ఆధునాతన హంగులు, నూతన సాంకేతిక మార్పులు చేసి ఎలక్ట్రికల్ వాహనంగా మార్చారు. ఐసి ఇంజనను పూర్తిగా తీసేసి ఈ కారును ఎలక్ట్రికల్ గా మార్పు చేశారు. 1000 వాట్ ఎలక్ట్రికల్ మోటర్ నూతనంగా అమర్చి గేరుబాక్స్ సహాయంతో నడిపేలా వీరు రూపొందించారు. 48 ఓల్ట్స్, 60 ఎంపీయర్స్ బ్యాటరీలను కూడా నూతనంగా వినియోగించారు. దాని వలన ఒకసారి ఛార్జి చేయడం వలన సుమారు 50 కిలోమీటర్లు వరకూ ప్రయాణం చేసే వెసులుబాటు కలిగింది. ఈ విభాగపు సమన్వయకర్త డా. నీలాపు మధులత, విభాగపు గెస్ట్ ఫ్యాకల్టీ జి.శిరీష్ కుమార్, జి.దివ్యతేజల పర్యవేక్షణలో విద్యార్థులు దీనిని తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

# Reforming the curriculum and Redesigning Pedagogy

(మొదటి పేజీ తరువాయి)




స్టడీస్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ సబ్జెక్టులకు ఈ సమావేశాలు జరిగాయి. విశ్వ విద్యాలయాల్లో పీజీ స్థాయిలో బోధిస్తున్న సబ్జెక్టులన్నింటికీ జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం తాజాగా మార్పులు చేపట్టాలని నిర్ణయించింది. ఆయా సబ్జెక్టులను కొత్తగా సమీక్షించే బాధ్యతలను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాల యాలకు అందజేయగా ఫిలాసఫీ, జర్నలిజం పాఠ్యాంశాలు మార్పు అంశమై డా. బిఆర్‌ఏయూకు ఈ బాధ్యత అప్పజెప్పారు. అందులో భాగంగా ఈ రెండు సబ్జెక్టులకు రౌండ్ టేబుల్ సమావేశాలను వేర్వేరుగా నిర్వహించారు. ఫిలాసపీకు డా. బిఆర్‌ఏయూలోను, జర్నలిజంకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనూ నిర్వహించారు. ప్రస్తుత మార్కెట్, పరిశ్రమలు, నూతన విద్యావిధానాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో సమూల మార్పులు రావాలని ఈ సందర్భంగా విద్యానిపుణులు సూచించారు. విద్యార్థి కేంద్రీకృతంగా పాఠ్యాంశాలు ఉండాలని, మల్టీడిసెప్లనరీ సబ్జెక్టులుగా ప్రస్తుత కోర్సులు మారవలసిన అవసరం ఉందన్నారు.

డా. బిఆర్‌ఏయూలో వర్సిటీ వీసీ ఆచార్య కె.ఆర్. రజని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య జాన్ క్రిస్టాఫర్, ఆచార్య వి.వెలమురగన్, ఆచార్య బి.రవి బాబు, ఆచార్య భీమకుమార్, ఆచార్య నిలాంజనా బూమిక్, ఆచార్య భరత్‌కుమార్, డా. జాన్‌బాబు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా. కె.స్వప్నవాహిని, డా. ఎం.ప్రసాదరావు, డా. రవి విన్సెంట్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జర్నలిజం విభాగంలో జరిగిన మరో సమావేశంలో విభాగపు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి అధ్యక్షత వహించగా ఆచార్య పి.బాబీ వర్ధన్, ఆచార్య వి.సత్తిరెడ్డి, ఆచార్య ఇ. సూర్యప్రకాశ్, ఆచార్య సిహెచ్.రామకృష్ణ, ఆచార్య జి.నాగమల్లిక, ఆచార్య టి.శోభారాణి, డా. ఆర్.మాధవి, డా. కె.వి. కూర్మనాథ్, డా.టి.విజయలక్ష్మీ, డా.ఆర్.తిరుపతిరావు, డా.జి.ఎల్.వి. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో రూపొందించిన నూతన నివేదికలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి వర్సిటీ అందజేసింది.




## APSCHE review on edx courses:



(Continued from 1st page)

Prominent Universities across the globe offering number of skill oriented courses through virtual mode, it will enhance the career opportunities of our students, he added. He appealed the University officials that the student enrolment in the edx courses must be accelerate further. Dr BRAU officials informed that the student's enrolment for these courses in affiliated colleges and University campus has crossed 10,000. APSCHE Vice-Chairman Prof. P.Umamaheswari Devi asked the officials to educate the students to increase the enrolment.

Dr. BRAU Vice-Chancellor Prof. K.R. Rajani, Registrar Prof. P. Sujatha, Principals of the University colleges, Dr.S.Udaya bhaskar, Dr.Ch. Rajasekhara Rao, IQAC Co-ordinator Dr.K.Swapna vahini, computer science faculty Dr.G.Ramakrishna and others participated in the review meeting.

# Research Oriented Workshops



Dr. B.R. Ambedkar University Vice Chancellor Prof. K.R. Rajani appealed the University community to focus much more on research and development. World Intellectual Property Day was celebrated on 26th April at University main seminar hall. The faculty, research scholars and students should be determined for new inventions with innovative ideas and the University will provide necessary assistance for the development of intellectual property at the campus level, she said.

University Registrar Prof. P. Sujatha said that the primary research must be developed at the University level. University faculty and researcher must be collaborated with National Research Institutions for their research work, she said.The National Research Development Corporation (NRDC) will provide assistance for R&D activity at University level, she added. Speaking on this occasion, NRDC Scientific Officer K. Preeti Niharika explained how intellectual property will be helpful for Nations development. She explained how patents and copyrights can change the course of our development. She urged all the engineering and science students to focus on innovation. Dr BRAU Rector Prof. B. Addai, Dean, R&D. Dr. N.Lokeshwari, University faculty and students are participated.

The Department of Electronics and Communication, College of Engineering, Dr B.R.Ambedkar University and Quest Global Institute, Visakhapatnam jointly organised one day workshop on "Expansion of semiconductor industry, current developments, emphasis on VLSI" on 6th April. On this occasion Mr Y.Dilip, Technical Manager, Quest Global has deen delivered the keynote address. He viewed that the semiconductor industry became one of the leading industries in the world today. The memory chip manufacturing, microprocessor, integrated circuits are some of the major areas dominating the industry. Semiconductor industry is an integral part of research for different areas such as computers, mobiles, hardware and allied sectors, These sectors. become popular with its highly subtle, low cost and fast results. All these sectors are well developed in US, Thailand and China, he said. University Registrar Prof. P.Sujatha, Principals of the University colleges Dr.Ch.Rajasekhara Rao, Dr. S.Udaya Bhaskar, Coordinator, Department of ECE, Mrs N. Haritha and others participated in this workshop.



## వీడ్కోలు సందడి



2023-2024 విద్యాసంవత్సరం మరియు చివరి సెమిస్టర్ పరీక్షలు ముగియడంతో ఏప్రిల్ నెలలో కేంపస్ కోలహాలంగా మారింది. సీనియర్ మిత్రులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ పలు విభాగాల్లో సందడి చేశారు. పరస్పరం జ్ఞాపికలు అందించుకుంటూ, సెల్ఫీలు తీసుకుంటూ, తమ గురువులను సత్కరించుకుంటూ, తమ కేంపస్, హాస్టళ్లు, క్లాస్‌రూంల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంలో పరవశించిపోయారు. కెరీర్‌లో బాగా స్థిరపడి మళ్లీ కలుద్దాం అంటూ టాటా... వీడ్కోలు అంటూ కేంపస్ నుంచి కదిలారు.

వర్శిటీలోని ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో జరిగిన ఈ వీడ్కోలు కార్యక్రమాలు అందరిలో జోష్‌ను పెంచాయి. న్యాయవిభాగం, ఆంగ్లవిభాగం, బయోటెక్నాలజీ తదితర విభాగాల్లో జరిగిన వీడ్కోలు సమావేశాల్లో వీసీ ఆచార్య కె.ఆర్.రజని, రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొని తమ సందేశాలను అందించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, విజ్ఞాన సమపార్జనకు, కెరీర్ మలుచుకునేందుకు కేంపస్ కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఆర్గానిక్ కెమిస్ట్రీ, సిఎస్ఇ, ఇసిఇ, గణితం, మెకానికల్ తదితర విభాగాల్లోనూ జరిగిన వీడ్కోలు సభలు వర్శిటీలో సందడి చేశాయి. ఈ కార్యక్రమాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు, ప్రదర్శనలు కేంపస్‌లో కోలహాలాన్ని నింపాయి.

కాగా పాతపట్నంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలోనూ డా. బిఆర్ఏయూ వీసీ ఆచార్య కె.ఆర్.రజని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## BOS Meet

రానున్న విద్యా సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో మార్పులకు, నాణ్యత, నవ్యతతో పాటు ఉపాధి అందించే కోర్సులు ప్రారంభానికిగాను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఏప్రిల్ 15వ తేదీన డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధికారులు, ఆయా సబ్జెక్టుల నిపుణలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించింది. వర్చువల్ మోడ్‌లో జరిగిన ఈ సమావేశంలో డా. బిఆర్ఏయూ వీసీ ఆచార్య కె.ఆర్.రజని, రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, వర్శిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, వర్శిటీ పీజీ విభాగాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ (BOS) ఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) - 2020 లో భాగంగా పీజీ కోర్సుల్లో మార్పులు అనివార్యమని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ముఖ్య అధికారులు, వర్శిటీ వర్గాలకు దిశానిర్దేశం చేశారు. నాలుగేళ్ల డిగ్రీ కోర్సుల్లో వచ్చిన మార్పులక నుగుణంగా పీజీ స్థాయిలో బోధన, పాఠ్యంశాల్లో మార్పులు తీసుకురావల్సిన అవసరముందని వారు ఈ సందర్భంగా సూచించారు. అన్ని కోర్సుల్లోనూ ఇంటర్నెరిషిప్ అనేది భాగంగా చేయాలని, దాని కాలపరిమితిని కూడా ఇప్పటికంటే అదనంగా పెంచాలని వారు పేర్కొన్నారు. ఎన్ఇపి అములకు డా. బిఆర్ఏయూ అధిక ప్రాధాన్యత ఇవ్వనుందని ఈ సమావేశం ద్వారా వర్శిటీ అధికారులు ఉన్నత విద్యా మండలి అధికారులకు తెలియజేశారు.

## Redesigning




విశ్వవిద్యాలయం పరిధిలో విద్యార్థులు, పరిశోధకులు, అనుబంధ కళాశాలలకు మెరుగైన సేవలందించేందుకు వర్సిటీ వెబ్సైట్ ఎంతగానో ఉపయోగ పడుతుందని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్. రజని అన్నారు. ఏప్రిల్ 26న విశ్వవిద్యాలయం పాలకమండలి సమావేశమందిరంలో, నవీణీకరించిన వర్సిటీ వెబ్సైట్ ను ఆమె ప్రారంభించారు. పాత వెబ్సైట్లో కన్నా మెరుగైన రీతిలో ఎక్కువ ఫీచర్స్ జోడించి, ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా రీ డిజైన్ చేయడాన్ని ఆమె అభినందించారు. విద్యార్థుల అవస రాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకొని ఆన్లైన్ ద్వారా వాటిని అధిగమించేలా వెబ్సైట్ ను రూపొందించిన కంప్యూటర్ సైన్స్ విభాగం అధ్యాపకులు డాక్టర్ జి. రామకృష్ణను, అతని బృందాన్ని ఆమె అభినందించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సుజాత మాట్లాడుతూ వర్సిటీ అందిస్తున్న సేవలను మరింతగా, మెరుగైన రీతిలో అందచేసేందుకు వెబ్సైట్ ఉపయోగ పడుతుందన్నారు. నాక్, ఐక్యూఎసి వంటి మదింపు సంస్థలు, వర్సిటీ విభాగాల అవసరాలకు అనుగుణంగా వర్సిటీ డేటా ఎప్పటి కప్పుడు వెబ్సైట్లో ఆప్డేట్ కావాల న్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, ఇంజనీ రింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాజశేఖర్‌రావు, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ కె.స్వప్నవాహిని, యుజిసి రూసా విభాగాల కో ఆర్డినేటర్ డాక్టర్ యు.కావ్యజోత్స్న, వర్సీటీ విభాగాల అధిపతులు, కోర్సు కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## ప్రదీప్‌కు బయోటెక్నాలజీలో డాక్టరేట్

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు-శ్రీకాకుళం)లోని అప్లైడ్ సైన్సెస్ విభాగాధిపతి మరియు బయోటెక్నాలజీ అధ్యాపకులు మదమంచి ప్రదీప్‌కు డా. బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. "స్టడీ ఆన్ ద క్లినికల్ హిస్టోలాజికల్ బయో కెమికల్ అండ్ మాలిక్యులర్ ఫ్యాక్టర్స్ ఇన్ పోస్ట్ సర్జికల్ ఫోకల్ ఎపిలేప్సిస్" పై సమర్పించిన పరిశోధన గ్రంథ నివేదికగాను ఈ డాక్టరేట్‌ను ప్రదీప్‌కు ప్రకటించింది. డా.బిఆర్ఏయూ బయోటెక్నాలజీ సీనియర్ ప్రొఫెసర్ మరియు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత పర్యవేక్షణలో ఈ పరిశోధనను ప్రదీప్ పూర్తి చేశారు. కాగా, ఈ డాక్టరేట్ ప్రొసీడింగ్ పత్రాన్ని 'వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజిని, ఇటీవల తన ఛాంబర్‌లో ప్రదీప్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత కూడా పాల్గొన్నారు. ప్రదీప్ కు ఈ డాక్టరేట్ రావడం పట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషుల) ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ మరియు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తమ అభినందనలు తెలిపారు.

# సంక్షిప్త సమాచారం

1. డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం రానున్న విద్యాసంవత్సరం నుంచి ఉద్యోగులు, విద్యార్థుల కోసం **బస్సు సౌకర్యాన్ని** ప్రారంభించ నుంది. శ్రీకాకుళం పట్టణం నుంచి ఎచ్చెర్ల కేంపస్‌కు, తిరిగి కేంపస్ నుంచి శ్రీకాకుళం పట్టణం వరకూ ఈ బస్సు సర్వీస్ ఉంటుంది. వర్శిటీ పనివేళలలో ఈ బస్సు వర్శిటీ వర్గాలకు అందుబాటులో ఉంటుంది. వేసవి సెలవులు అనంతరం ఈ బస్సు సర్వీస్‌ను ప్రారంభించను న్నారు. ఇప్పటి వరకూ ఈ బస్సును, విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటనల కోసం వినియోగించేవారు.

2. వర్శిటీ బోధనా విభాగాలకు వేసవి సెలవులు ప్రకటించారు. మే నెల ఒకటో తేదీ నుంచి **జూన్ 23వ తేదీ** వరకూ ఈ సెలవులు కొనసాగుతాయి. వర్శిటీ హాస్టళ్ల కూడా మూసివేశారు. పరిపాలనా సంబంధిత విభాగాలు మాత్రం యథావిధిగా పనిచేస్తాయి.

3. వర్శిటీ అనుబంధ కళాశాల అయిన శ్రీకాకుళం పట్టణంలోని ప్రభుత్వ **పురుషుల డిగ్రీ కళాశాలలో ఎంఎస్సీ(మెడికల్ బయోటెక్నాలజీ)** కోర్సును **2024-25** విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం చేయనున్నారు. ఇరవై సీట్లు గల ఈ కోర్సులోకి ప్రవేశాలను ఏపీ పీజీ సెట్ -2024 ద్వారా ఇవ్వనున్నారు. ఈ కోర్సు అనుమతికి సంబంధించిన మంజూరు పత్రాన్ని డా.బిఆర్ ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని, సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.సురేఖ ఇటీవల అందజేశారు.

4. డా.బిఆర్‌ఏయూ కేంపస్‌లోని బి.ఇడి. (ఎంఆర్) కోర్సులోకి ఏప్రిల్ ఆరో తేదీన తక్షణ ప్రవేశాలు నిర్వహించారు. ఎడ్‌సెట్-2023లో సాధించిన అర్హత ద్వారా ఈ కోర్సులోకి సీట్లు భర్తీ చేశారు. వర్శిటీ రెక్టార్ మరియు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.అడ్డయ్య ఈ ప్రవేశాలను పర్యవేక్షించారు.

5. 'వర్శిటీ ప్రతీనెల మొదటివారం నిర్వహి స్తున్న 'డయల్ యువర్ యూనివర్శిటీ' కార్యక్ర మానికి **తాత్కాలికంగా విరామం** ఇచ్చారు. సాధా రణ ఎన్నికలు నేపథ్యంలో ఎన్నికల కోడ్ అములలో ఉండటంతో ఈ కార్యక్రమానికి బ్రేక్ పడింది. మళ్లీ జులై నుంచి దీనిని కొనసాగించ నున్నారు.

6. **'వర్శిటీ యోగా మరియు ఫిట్‌నెస్** మేనేజ్‌మెంట్ విభాగం నిర్వహిస్తున్న ఒక ఏడాది యోగా పీజీ డిప్లొమో కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. జూన్ 15వ తేదీలోగా ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. డిగ్రీ ఉత్తీర్ణత సాధించినవారు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. కోర్సు **ఫీజ్ 10 వేలు** రూపాయులు కాగా వర్శిటీ విద్యార్థులకు **30 శాతం**, బోధన మరియు బోధనేతర సిబ్బందికి **50 శాతం** ఫీజులో రాయితీ ఇవ్వనున్నారు.

వర్శిటీ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు పొంది నిర్ధేశిత గడువులోగా యోగా విభాగానికి అందజేయాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు యూనివర్శిటీ రిజిస్ట్రార్ పేరుతో ఆన్‌లైన్‌లో తీసిన రూ.200 రూపాయుల ఫీజు రిసీప్ట్‌ను జతచేయాలన్నారు. ఇతర వివరాలకోసం 7285913769 (డా.కె.తారక రామారావు) నెంబరుకు సంప్రదించడం గాని, వర్శిటీ వెబ్‌సైట్ www.brau.edu.in సందర్శించడం గాని చేయాలి.

7. డా.బిఆర్‌ఏయూ ఎంసిఎ విభాగం అధ్యాపకులు డా. జి.రామకృష్ణ, బ్రెయిన్ ఓ విజన్ (హైదరాబాద్) అందించే భారత్ **ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్‌కు** ఎంపికయ్యారు. ఏయూలో ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో దీనిని అందుకున్నారు. ఈ అవార్డు స్వీకరించిన సందర్భంగా డా. రామకృష్ణకు వర్శిటీ వీసీ ఆచార్య కె.ఆర్.రజని అభినందించారు.

8. డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పులు చేశారు. రెండు, నాలుగు సెమిస్టర్ల సప్లిమెంటరీ విద్యార్థులు రాస్తున్న పరీక్షల తేదీలను మాత్రమే మార్పు చేసినట్లు డా.బిఆర్‌ఏయూ పరీక్షల విభాగం డీన్ డా. ఎస్.ఉదయ్‌భాస్కర్ తెలిపారు. డిగ్రీ రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలను **మే 17, 18వ** తేదీల్లో జరుగుతాయని ఆయన తెలిపారు. రెగ్యులర్ మోడ్‌లో రాస్తున్న రెండు, నాలుగు సెమిస్టర్ పరీక్షల తేదీల్లో ఎటువంటి మార్పు లేదని డీన్ డా. ఎస్.ఉదయ్‌భాస్కర్ తెలియజేశారు. ఈ మార్పును విద్యార్థులు, ఆయా కళాశాలలు గమనించాలని ఆయన సూచించారు.

# ప్రవేశ పరీక్షల సమయం

ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదాయ, సాంకేతిక విద్యాకోర్సులతో పాటు ఆయా విభాగాల్లోని సబ్జెకులకు ప్రవేశ పరీక్షలు(సెట్) తేదీలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఆయా పరీక్షల పూర్తి వివరాలకు cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు. డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాల యంలోని కోర్సులకు సంబంధించిన సెట్‌ల వివరాలు తెలుసుకున్నట్లయితే...

**1. ఎడ్‌సెట్-2024 :**

బిఇడి కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు మే 15 చివరి తేదీ. రూ.1000 ఫైన్‌తో మే 19 వరకూ, రూ.2000 అపరాధ రుసుంతో మే 21వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ ప్రవేశపరీక్ష జూన్ 18వ తేదీన ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహించనుంది.

**2. ఏపీ పీజీ సెట్-2024 :** రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రూ.500 అపరాధరుసుంతో మే 15 వరకూ, 1000 అపరాధరుసుంతో మే 25వ తేదీ వరకూ దరఖాస్తులను ఆంధ్రవిశ్వవిద్యాలయం స్వీకరించనుంది. ఈ పరీక్షలు జూన్ 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకూ జరగనున్నాయి.

**3. ఏపి లాసెట్-2024 :** ఈ ఏడాది ఎల్‌ఎల్‌బి(3 మరియు 5 ఏళ్లు), ఎల్‌ఎల్‌ఎం(2 ఏళ్లు)లో ప్రవేశానికిగాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (గుంటూరు) ప్రకటన జారీచేసింది. రూ.3000 అపరాధరుసుంతో మే 29వ తేదీలోగా ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. జూన్ 9వ తేదీన ఈ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.

**4. ఈఎపిసెట్-2024(ఇంజినీరింగ్, ఆగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు ఉమ్మడిగా) :**

ఈ సెట్ కోసం నోటిఫికేషన్‌ను జెఎన్‌టియు-కాకినాడ జారీ చేసింది. ఈ పరీక్షలను మే 18 నుంచి 22 వరకూ నిర్వహించనున్నారు.

## AIU Meet

(Continued from 1st page)

Council for Technical Education (AICTE) Chairman Prof T.G. Sitharam and ICFAI University, Vice-Chancellor Prof. L.S. Ganesh are participated in the inaugural session.

Prof K.R.Rajani, Vice Chancellor, Dr B.R.Ambedkar University, Srikakulam participated in the 98th National Vice-chancellors meet. The three-day conference with the theme "Higher Education @ 2047" was discussed on various issues and challenges of higher education. The conference focused on Bharat Knowledge System, Digital transformation in higher education, Future of skill development, Nurturing Research & Innovation Ecosystem, Globalization and Internationalization of Higher Education. Around 500 Vice-chancellors from central and state-level Universities are attended to the meeting through online and offline. A special book written by 78 academicians on "sustainable goals" was released in this conference.

# Dr.B.R.Ambedkar University, Srikakulam

## APPGCET - 2024
## Courses offered in Dr.BRAU Campus

| College of Arts, Commerce, Law and Education | College of Science |
|---|---|
| M.Com **(R40)** | M.Sc- Bio-Technology **(R24 + SF6)** |
| MA - Economics **(R32 + SF8)** | M.Sc. - Micro Biology **(R16 + SF4)** |
| MA - English **(R32 + SF8)** | M.Sc. - Organic Chemistry **(R16 + SF4)** |
| MLiSc - (Library & Information Science) **(R32 + SF8)** | M.Sc. - Mathematics **(R32 + SF8)** |
| MA - Social Work **(R32 + SF8)** | M.Sc. - Applied Mathematics **(R16+SF4)** |
| MA - Telugu **(R32 + SF8)** | M.Sc. - Physics **(R32 + SF8)** |
| MA Rural Development **(R32 + SF8)** | |
| M.Ed. - **(R32 + SF8)** | |
| MJMC (Journalism and Mass Communication) **(R24 + SF6)** | |

**"R"** Means Regular Seats
**"SF"** means Self Finance Seats

### List of Entrance Test code and Test Subjects :

**Category - I : Arts, Humanities and Social Sciences**

| Test Code | Test subject |
|---|---|
| 101 | English |
| 103 | Telugu |
| 116 | Economics |
| 111 | Humanities & Social Sciences |

| Course Code | Course Name |
|---|---|
| PG023 | MJMC (Journalism and Mass Communication) |
| PG027 | M.A. - Social Work |
| PG032 | MLi.Sc., (Library & Information Science) |
| PG034 | M.A., - Rural Development |

**Category - II : Commerce and Education**

| Test Code | Test subject |
|---|---|
| 201 | M.Com - Commerce |
| 202 | M.Ed. - Education |

**Category - III : Sciences**

| Test Code | Test subject |
|---|---|
| 301 | Life Sciences |
| **Course code** | **Course Name** |
| PG067 | M.Sc - Bio-Technology |
| PG087 | M.Sc - Micro Biology |
| 306 | Mathematical Sciences |
| **Course code** | **Course Name** |
| PG112 | M.Sc - Applied Mathematics |
| PG113 | M.Sc - Mathematics |

| Test Code | Test subject |
|---|---|
| 308 | Physical Sciences |
| PG099 | M.Sc Physics |
| 310 | Chemical Sciences |
| **Course code** | **Course Name** |
| PG120 | M.Sc - Analytical Chemistry |
| PG124 | M.Sc - Organic Chemistry |

Printed and Published by Prof. P.Sujatha, Registrar, Dr.BRAU-SKL.
Editorial Members: 1. Dr. R.Tirupathi Rao, Co-ordinator, Dept.of JMC. 2. Dr. G.L.V. Prasada Rao, Co-ordinator, Media Relations, Dr.BRAU-SKL.